

కిస్మత్‌పూర్ దర్గాలో బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దళిత సంఘాలు నాయకులు



గండిపేటలోని ఎంజీఐటీ కళాశాలలో..

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



జాఫర్‌గూడ ప్రాథమిక పాఠశాల్లో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వార్డు మెంబర్ ప్రహ్లాద్ యాదవ్ తదితరులు

**(మెహిదీపట్నం జోన్ బృందం)**

భారతరాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం కార్వాన్, నాంపల్లి, గండిపేట మండల పరిధిల్లో డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్‌కు ఘనంగా నివాళులర్పించారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి నేటికి **70** ఏళ్లు పూర్తి కావడంతో అధికారికంగా ప్రభుత్వం ఈ కార్యక్రమం నిర్వహించింది. అయితే వాడవాడలా పలు పార్టీల నాయకులు, ప్రజలు రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు.



లంగర్‌హౌజ్ చౌరస్తాలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసినివాళులర్పిస్తున్న టీఆర్ఎస్ నాయకులు జగదీశ్ యాదవ్, చంద్రకాంత్, వసంత్‌రెడ్డి, గడ్డి చందు, నర్సింగ్‌రావు, విజయ్‌సింగ్, కిరణ్, దిలీప్

ఆంధ్రజ్యోతి ABN Wed, 27 November 2019
https://epaper.andhrajyothy.com/c/46196713

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



**రాజేంద్రనగర్: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న దయానంద్**



**అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ జయమ్మ, తదితరులు**



**నార్సింగి మున్సిపల్ కార్యాలయంలో ప్రతిజ్ఞ చేస్తున్న ఉద్యోగులు**

**రాజేంద్రనగర్:** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించుకున్నారు. రాజేంద్రనగర్ చౌరస్తాలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ శాఖ డైరెక్టర్ కోరని దయానంద్ ముఖ్య అతిథిగా హాజరై అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ చైతన్యవేదిక అధ్యక్షుడు హరినాథ్, నాయకులు.. ప్రేమ్‌గౌడ్, ఎడ్లకాడి సూర్యం, రాజేంద్రనగర్ డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పంబాల రాజు, నాయకులు.. శ్రీనివాస్, నవీన్, సుమన్, అనిల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు. దర్గాఖలీజ్‌ఖాన్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమానికి బాబు జగ్జీవన్‌రాం యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.ప్రణీత్‌రాజ్ ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో జయరాజ్, సత్తయ్య, మాజీ ఉపసర్పంచ్ మలాకీ రత్నం, ప్రవీణ్‌కుమార్, రామ్‌రాజ్, ఐసయ్య తదితరులు పాల్గొన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు వై.శ్రీధర్, మల్లారెడ్డి, జోగి రవి, బొక్క బాల్‌రెడ్డి, సుధాకర్, బాబురావు, గోపాల్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

**మండల పరిషత్ కార్యాలయంలో..**

**శంషాబాద్ రూరల్:** మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్.అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కార్యాలయం సిబ్బంది శేషగిరిశర్మ, డానియల్, రామకృష్ణారెడ్డి, అనిత, టీఆర్ఎస్ నాయకులు నీరటి రాజు, దిద్యాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

**గండిపేట మండల పరిధిలో..**

**మణికొండ:** గండిపేట మండల పరిధిలోని నార్సింగి మున్సిపాలిటీ, సీబీఐటీ కళాశాల, మహాత్మాగాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలల్లో మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. రాజ్యాంగాన్ని పూర్తిస్థాయిలో ఆచరిస్తామని విద్యార్థులు, ఉద్యోగులు ప్రతిజ్ఞ చేశారు. ఆయా కార్యక్రమాల్లో నార్సింగి మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్‌రెడ్డి, సీబీఐటీ, ఎంజీఐటీ కళాశాలల బోర్డు సభ్యురాలు సంధ్యశ్రీ, మున్సిపల్ మేనేజర్ టి.నర్సింహులు, ఆర్‌ఓ మోహన్‌రావు, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ సుకృతారెడ్డి, బిల్‌కలెక్టర్‌లు, సిబ్బంది, సీబీఐటీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రవీందర్‌రెడ్డి, ఎంజీఐటీ ప్రిన్సిపాల్ డాక్టర్ జయశంకర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షి రంగారెడ్డి Wed, 27 November 2019
https://epaper.sakshi.com/c/46197108